ప్రజాశక్తి

శనివారం 31 డిసెంబరు 2022 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కల్లాల్లోనే ధాన్యం.. రైతుల్లో దైన్యం

సంచులు లేక ఇబ్బందులు **ముప్పతిప్పలు పెడుతున్న కొనుగోలు కేంద్రాల సిబ్బంది**



చిరిగిన సంచులు చూపిస్తున్న రైతులు

ప్రజాశక్తి - గన్నవరం : ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని అధికారులు, సిబ్బంది రైతులను ముప్పతిప్పలు పెడుతున్నారు. సంచులు అడిగితే పది రోజులకు కూడా ఇవ్వటం లేదు. కొంతమందికి చిరిగిపోయి పనికిరాని వాటిని ఇస్తున్నారు. పొలాల్లో సంచుల్లోకి ధాన్యాన్ని ఎత్తిన తర్వాత లారీల్లోకి ఎత్తడానికి 20 రోజులు తిప్పుకుంటున్నారు. ఈలోగా ఆరిన ధాన్యం మంచులో ఉండటంతో చెమ్మ లోపలికి వెళుతోంది. తీరా ధాన్యం మిల్లుకు వెళ్లిన తర్వాత తేమశాతం అధికంగా ఉందంటూ మిల్లర్లు ఇచ్చే డబ్బుల్లో కోత పెడుతున్నారు. రైతుల విషయంలో పభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు పొంతన ఉండడంలేదు. రైతు భరోసా కేంద్రాల సిబ్బందితోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రంలోని అధికారులు పైరవీలు చేసిన వారికి ఆన్లైన్లో సంబంధం లేకుండా ఆఫ్లైన్లో లారీలు లోడులు ఎత్తి పంపిస్తున్నారు. ఆ తర్వాత ఆన్లైన్ చేసుకుంటున్నారు. సాధారణ రైతులు గోడును మాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని గ్రామాల్లో కమీషన్ వ్యాపారులదే రాజ్యంగా మారింది. ఉదాహరణకు చిక్కవరం, బీబీ గూడెం పురుషోత్తపట్నం, ముస్తాబాద, సూరంపల్లి గ్రామాల్లో కమీషన్ వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని సిబ్బంది వారికి సహకరిస్తూ రైతులకు మాత్రం సరిగా సహకరించడంలేదు. ఈబాధలు పడలేక రైతులు వచ్చిన ధరకు కమీషన్ వ్యాపారులకు అమ్ముకొని సరిపెట్టుకుంటున్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నేతలు నరసింహారావు ఎస్.సాంబశివరావు తదితరులు

రైతులకు గోనె సంచులివ్వాలి

తహశీల్దారుకు రైతు సంఘం వినతి

గన్నవరం మండలం చిక్కవరం, కొత్తగూడెం, గొల్లనపల్లి గ్రామాల్లో ధాన్యం లోడు చేసుకొనే నిమిత్తం రైతులకు గోనే సంచులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన గన్నవరం తహశీల్దార్ నరసింహారావుకు వినతిపత్రం సమర్పించారు. ఎపి రైతు సంఘం నాయకులు వై.నరసింహారావు, ఎస్.సాంబశివ రావు, శ్రీమన్నారాయణ, ధర్మారావు, ఏసుదాసు, ఆంజనేయులు తదితరులు తహశీల్దారును కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సంచులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వివరించారు. కమీషన్ వ్యాపారులకు సంచులు ఇస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉందని ఆయన దృష్టికి తెచ్చారు.

సంచులు ఇవ్వడం లేదు : మల్లవల్లి విజయలక్ష్మి, చిక్కవరం



నాకు ఆరెకరాల పొలం ఉంది. ఏడాది వ్యవసాయానికి రూ.లక్షలు ఖర్చయింది. పండిన పంట మొత్తం పొలంలోనే ఆరబెట్టాం వాటిని తూకం వేసి సంచుల్లోకి ఎత్తడానికి కొనుగోలు కేంద్రం వారు సంచులు ఇవ్వడం లేదు. అదేమని అడిగితే సంచులు లేవంటున్నారు. ఏం చేయాలో తెలియని దిక్కు తోచని స్థితి. అధికారులను అడిగితే సమాధానం చెప్పడం లేదు.

ధాన్యాన్ని ఆరబెట్టినా కోతలు తప్పడం లేదు : కొలుసు సుబ్బారావు, కొత్తగూడెం



ధాన్యం అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని చెబుతున్నా తేమశాతం పేరుతో కోతలు పెడుతున్నారు. మిల్లర్లు బస్తాకు రూ.20 నుంచి రూ.50 కోత విధిస్తున్నారు. ధాన్యం తోలేందుకు సంచులు లేక పొలంలోనే ఉండిపోయింది. కొనుగోలు కేంద్రంలో సంచులు ఇచ్చినా సగం

(మిగతా 6లో)



మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, చిత్రంలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ

సమప్రాధాన్యతగా అభివృద్ధి, సంక్షేమం అమలు

రూ.37.25 కోట్లతో రహదారుల అభివృద్ధి
విఎంసి మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ : అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమ ప్రాధాన్యతగా అమలు చేసి నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. విఎంసిలోని కౌన్సిల్ హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజతో కలిసి వారు మాట్లాడారు. ముందుగా నగర ప్రజలకు, మీడియాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు, నగర ప్రజల, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఈ ఏడాది కాలంలో ఆయా విభాగాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వీటిలో కొన్ని పనులు పూర్తి చేయగా, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని మేయర్, కమిషనర్ తెలిపారు. ఈ ఏడాది కాలంలో రూ.37.25 కోట్ల వ్యయంతో 16 కిలోమీటర్ల సిసి రోడ్లు, మరో 18 కిలోమీటర్ల తారు రోడ్లు వేసినట్లు తెలిపారు. అంతేగాక రూ.6.40 కోట్ల విలువైన మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులకు జగనన్న గృహ నిర్మాణ పథకం కింద 11 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థలేని ప్రదేశాల్లో మురుగునీటి పారుదలకు 6.2 కిలోమీటర్ల పనులు రూ.6.20 కోట్ల వ్యయంతో పూర్తి చేశామన్నారు. 2 డిపి స్టేషన్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద 200

(మిగతా 6లో)



చేనేత మరియు హస్తకళల ప్రదర్శన చేస్తున్న మంత్రి రోజా

చేనేత, హస్తకళల ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం : విజయవాడ భవానీ ద్వీపంలో చేనేత, హస్తకళల ఎక్స్‌పోను పర్యాటక సాంస్కృతిక, యువజనాభివద్ధి శాఖు మంత్రి ఆర్‌కె.రోజా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మన రాష్ట్ర చేనేత వస్త్రాలు అద్భుతమైనవని, గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.రాముడు, డిసిఇఒ, ఆర్ గోవిందరావు, ఐఎఎస్ ఇడి ఆపరేషన్స్ ఎపిటిడిసి, బలరామ్ రెడ్డి,ఇడి బిఐటిసి పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

అర్థరాత్రి తర్వాత హడావిడి కుదరదు
విజయవాడలో 144, 30 సెక్షన్లు అమలు



ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో న్యూ ఇయర్ వేడుకలపై పోలీస్ శాఖ ఆంక్షలు విధించింది. వేడుకలకు సంబంధించి ఆంక్షలను శుక్రవారం నగర సీపీ కాంతిరానా టాటా ప్రకటించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, కేకులు కట్ చేస్తూ హడావిడి చేయడం లాంటి చర్యలు కుదరవని ఆయన హెచ్చరించారు. శుక్రవారం ఆయన తన చాంబర్లో మీడియాతో మాట్లాడుతూ బార్ అండ్ రెస్టారెంట్లు అనుమతి ఇచ్చిన సమయానికి మించి తెరవకూడదని, అలాగే డీజేలకు అనుమతి తీసుకోవాలని, ఈవెంట్స్ ఆర్గనైజర్లు, క్లబ్‌లు, పబ్‌ల నిర్వాహకులు పోలీసు అనుమతి తీసుకోవాలని, అర్ధరాత్రి 12 గంటల వరకు వేడుకలు నిర్వహించినా జనం మాత్రం ఒంటిగంటకల్లా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. ఫ్లై ఓవర్లు మూసేస్తామని, రాత్రిళ్లు రోడ్లపై తిరగడం కుదరదని తెలిపారు. విజయవాడలో 31 రాత్రి తర్వాత 144 సెక్షన్, సెక్షన్ 30 అమలులో ఉంటుందన్నారు. కోవిడ్ నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఢిల్లీరావు, డిఆర్ఒ మోహన్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజాశక్తి నూతన సంతవ్సర (2023) క్యాలెండర్‌ను శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆవిష్కరించారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్లో ఈ కార్యక్రమం జరిగింది. క్యాలెంటర్లోని ప్రతి పేజీని ఆసక్తిగా పరిశీలించి ప్రజాశక్తి యాజమాన్యాన్ని అభినందించారు. సిబ్బందికి నూతన సంతవ్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా రెవెన్యూ కార్యాలయంలో డిఆర్ఒ కె.మోహన్‌కుమార్ కూడా ప్రజాశక్తి క్యాలండర్‌ను ఆవిష్కరించి అభినందనలు తెలిపారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ (సిజిఎం) వై.అచ్యుతరావు, విజయవాడ ఎడిషన్ మేనేజర్ జి.శివరామకృష్ణ, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కన్వీనర్ ఎం.బి.నాథన్, సమన్వయ కమిటీ సభ్యుడు, విజయవాడ డివిజన్ ప్రకటనల విభాగం ఇన్చార్జి చుక్కా శ్రీకాంత్, విలేకరులు వెంగళరాజు హరినారాయణ రాజు, పి.వెంకటేశ్వరరావు, వి.యు.ఫణికుమార్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఆర్ఒ కె.మోహన్‌కుమార్



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో సిజిఎం వై.అచ్యుతరావు, విజయవాడ ఎడిషన్ మేనేజర్ జి.శివరామకృష్ణ, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కన్వీనర్ ఎం.బి.నాథన్, చుక్కా శ్రీకాంత్, వి.హెచ్.రాజు, పి.వెంకటేశ్వరరావు, వి.యు.ఫణికుమార్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న క్రాంతి యాజమాన్యం

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: వివేకానంద స్వామి నేటి యువతకు ఆదర్శప్రాయం అని జనవిజ్ఞానవేదిక జిల్లా కన్వీనర్, క్రాంతి కాన్వెంట్ కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీమోహన్ అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు పురస్కరించుకొని విశాఖపట్నంకు చెందిన యోగ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివేకానంద జీవిత చరిత్ర ఆయన ఆశయాలపై కొండపల్లి క్రాంతి హైస్కూల్లో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలను కొండపల్లి మాజీ సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ ప్రారంభించారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని అనాదిగా వస్తున్న సాంప్రదాయాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు స్వామి వివేకానంద ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువతరం పాటించాలని సూచించారు. అనంతరం 110 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు.

గ్రామసభల నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ కాకి దేవమాత అధ్యక్షతన ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక వారు గ్రామ సభలు నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి పారెపల్లి సత్యనారాయణ, ఎన్‌టిఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు కాపవరపు ధర్మరాజు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం: జెఎన్‌టియు కాకినాడలో ఈ నెల 28వ తేదీన జరిగిన ఇన్నోవేషన్ ఫెయిర్ లో స్థానిక ఎల్.బి. ఆర్.సి.ఈ.మెకానికల్



విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు శుక్రవారం తెలిపారు. ఎయిర్ ప్యూరిఫైయర్ మోడల్కు ద్వితీయ బహుమతి లభించిందన్నారు. ఎయిర్ ప్యూర్ ఫైర్ మోడల్ ను మెకానికల్ విద్యార్థి జీతేశ్వర్ రెడ్డి,బాల యశ్వంత్ సాయి రెడ్డి, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.శంకర్రావు, పర్యవేక్షణలో తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ హరినాథ్‌రెడ్డి అభినందించారు.

నందిగామ కౌన్సిల్లో 34 అంశాలు ఆమోదం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో 34 అంశాలతో



కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. నందిగామ నగర పంచాయతీని గ్రేడ్- 2 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. నందిగామ పట్టణ అభివద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినందుకు - సీఎం రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి ఎన్టీఆర్ రోడ్డుగా నామకరణం చేసి నవనందిగామగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు. జీరో అవర్ లో గాంధీ సెంటర్ విగ్రహాల అంశాన్ని తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రస్తావించగా ట్రాఫిక్ కు గాంధీ సెంటర్లో విగ్రహాల ఐలాండ్ అడ్డంగా ఉందనే ఉద్దేశంతోనే, అక్కడి విగ్రహాలను తీసి వారికి సముచిత స్థానం కల్పిస్తూ నూతనంగా నిర్మించిన వేదికపై ఏర్పాటు చేసే ఆలోచన చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్లు మాడుగుల నాగరత్నమ్మ, ఓర్సు లక్ష్మి పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎస్‌ఎఫ్‌ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ ఎస్‌ఎఫ్‌ఐను జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం అనే నినాదంతో 1970లో ఏర్పడిన ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం అనేక పోరాటాలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విదత్యా విధానం ప్రభుత్వ విద్యా రంగాన్ని నాశనం చేస్తుందన్నారు. విద్యారంగాన్ని కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేస్తుందని దీనికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలను ఎస్‌ఎఫ్‌ఐ నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, కళాశాల కమిటీ సభ్యులు ప్రణీత, మన్మధ, రాజ్‌కుమార్, ప్రసాద్, సుష్మ, హేమ, పావని, మాళవిక, భార్గవ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** ఎస్‌ఎఫ్‌ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎస్‌ఎఫ్‌ఐ మైలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాల వద్ద జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎంకె నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది ఎస్‌ఎఫ్‌ఐ అని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోవడంలేదన్నారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెనను వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి ప్రేమ్ కుమార్, మండల అధ్యక్షులు అజయ్ కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జెండాను మండల కమిటీ అధ్యక్షురాలు ఎం.నాగేంద్రమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు, ఎస్‌ఎఫ్‌ఐ మం డల ఉపాధ్యక్షురాలు సోని, నాగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఇబ్రహీంపట్నం ఐటిఐ కళాశాలలో నిర్వహించారు. జెండాను ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం



ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో




ఇబ్రహీంపట్నంలో...

త్రివేండ్రంలో అధ్యయనం పోరాటం అనే నినాదంతో 1970లో ఏర్పడిన ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం.మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-వీరులపాడు: నరసింహారావుపాలెం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ-ట్యాబ్ లను విద్యా కమిటీ చైర్మన్ పి.రాధాకష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బోమ్మిశెట్టి భాస్కరరావు, ఎంపీటీసీ రమణారెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవచ్చని తెలిపారు. మండలంలోని అల్లూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు, స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, వైస్ ఎంపీపీ ఆదాం, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను జడ్పిటిసి ఏసుపోగు దేవమని పంపిణీ చేశారు. ఈ



వత్సవాయిలో...

కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, పేదల రామారావు, తిరుపతిరావు, శ్రీనివాసరావు, హెచ్‌ఎం సైదులు, ఈవో ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బాడిశ నాగరాజకుమారి (కౌసరాబేగం), జెడ్పి వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఎంఈఓ పుష్పలత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చు చేస్తుందన్నదని జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్ లు, స్టడీ మెటీరియల్ ను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రెడ్డి తో కలిసి శుక్రవారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శాఖమూరి శ్రీనివాస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జునరావు, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత, ఉపసర్పంచ్ వేమా సురేష్‌బాబు, ఎంపీడీవో కె.బాలశంకరరావు, తహశీల్దార్ వి.రాజకుమారి, ఎంఈఓ యల్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఐడిబిఐ బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ వృద్ధి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఐడీబీఐ బ్యాంకు తమ వడ్డీ రేట్లను డిపాజిట్లపై వృద్ధి చేసినట్లు బ్యాంకు ప్రతినిధి ఎం.ఎస్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు రిటైల్ అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఇపుడు 700 రోజుల డిపాజిట్లపై 7.60 శాతం వడ్డీరేట్లు అందిస్తుందన్నారు. పరిమిత కాలం పాటు ఈ ఆఫర్ వర్తిస్తుందని, తెలిపారు. సమీపంలోని బ్యాంకు శాఖలను సంప్రదించి వడ్డీ వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.

కబేళా సెంటర్లో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-భవానీపురం: విజయవాడ 45వ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ చక్రవర్తి నాయకత్వంలో కబేళా సెంటర్ వద్ద ఇదేం ఖర్మ రాష్ట్రానికి



కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందని విమర్శించారు. టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆశిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఎస్.బేగ్, పెందుర్తి శ్రీనివాస్, బెవర సాయి సుధాకర్, సుకాసి కిరణ్, సారిపల్లి వెంకట రాధాకష్ణ, మరుపిళ్ళ తిరుమలేష్ పాల్గొన్నారు.

విద్యార్థికి న్యాయం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పాఠశాల భవనంపై నుంచి పడిన విద్యార్థికి న్యాయం చేయాలని కోరుతూ పాఠశాల దగ్గర శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఆందోళన చేశారు. దీంతో దిగొచ్చిన పాఠశాల హెచ్‌ఎం విద్యార్థికి అయ్యే వైద్య ఖర్చులు మొత్తం చెల్లిస్తామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ కొండపల్లి శ్రామికనగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి రెండు రోజుల క్రితం పాఠశాల భవనంపై నుండి కింద పడిన ఘటన నేపథ్యంలో ఆ విద్యార్థికి చేతికి బలమైన గాయాలు అవ్వడంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఆ పాఠశాలలో ప్రధానంగా మధ్యాహ్నం భోజనం సక్రమంగా లేకపోవడం, పాఠశాల ఆవరణలో



వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

చెత్తచెదారం, మంచినీటి సదుపాయం ఇలాంటి సమస్యలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. టీచర్లు సక్రమంగా పాఠాలు చెప్పడం లేదని విద్యార్థులతో టాయిలెట్స్ బాత్రూమ్స్ క్లీనింగ్ చేయిస్తున్నారని చెబుతున్నారన్నారు. అక్కడ ఉన్న పేరెంట్స్ కమిటీ కూడా సక్రమంగా విధులు నిర్వహించడం లేదని తెలిపారు. పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని తెలిపారు. గతంలో కూడా పాఠశాలలో ఉన్న సమస్యలను పలుమార్లు అధికారులు హెచ్‌ఎం దృష్టికి తీసుకు వెళ్ళిన ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పాఠశాలల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. పది రోజుల గడువులో సమస్యలను పరిష్కరించకపోతే తల్లిదండ్రులను విద్యార్థులు కలుపుకొని పాఠశాల దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో అలసత్వం వద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో జగనన్న లేఅవుట్లలో మెరక, అప్రోచ్ రోడ్ల పనుల్లో జాప్యం సహించబోమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి మండల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి గృహ నిర్మాణం, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. జిల్లాలో గృహనిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. వివిధ లేఅవుట్లలో మెరక పనులు విపరీతంగా జాప్యం జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేశారు. పంచాయతీరాజ్ శాఖాధికారులు టెండర్లు ఫైనల్ కాలేదని వంటి సాకులు చెప్పడం పీఆర్ అధికారుల తీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ఇప్పటి దాకా 7 వేలకు పైగా గహాలు పూర్తయ్యాయన్నారు. మచిలీపట్నంలోనే ఎక్కువ గహనిర్మాణాలు చేపట్టాల్సి ఉందని, ఈనెల 20 నుండి మూడు వారాల్లో 8,175 పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలుతో అనుసంధానంగా ఉండే హెల్త్ క్లీనిక్ భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే రైజ్ చేయాలని, పదిరోజుల్లోగా క్లియర్ అవుతాయన్నారు. షరతులు గల పట్టాలు నిషేధిత జాబితా నుండి తొలగించే కార్యక్రమం విజయవంతం చేసినందులకు కలెక్టర్‌రెవెన్యూ అధికారులను, తహసీల్దార్లను అభినందించారు.భూమిలేని నిరుపేదలకు భూపంపిణీకి అసైన్మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించుటకు, పట్టాలు పంపిణీ. చేయుటకు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా లంక భూములకు సంబంధించి కూడా ప్రభుత్వం జీఓ జారీచేసిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ మరియు హౌసింగ్ పీడీ ఇన్చార్జి జివి. సూర్యనారాయణ, డిఆర్‌డిఏ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ ఈరాస్వామి, మండల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, హౌసింగ్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖల మండలాధి కారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

పథకాల అమలుకు గ్రామదర్శిని దోహదం : కలెక్టర్

గ్రామాల్లో పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గ్రామ సచివాలయాలు పనితీరు మెరుగుపరచి, ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే గ్రామదర్శిని ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష తెలిపారు. జిల్లాలో శుక్రవారం మూడో విడత గ్రామదర్శిని నిర్వహించినట్లుగా పేర్కొన్నారు. జిల్లాలోని 25 మండలాల్లో, 75 గ్రామాల్లో అధికారులు గ్రామదర్శిని సందర్శన చేసి గ్రామాల్లో పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, సచివాలయాలు, చెత్తనుండి సంపద కేంద్రాలు, హౌసింగ్ లేఅవుట్లు సందర్శించి, సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. గ్రామదర్శినిలో గుర్తించిన సమస్యలు గ్రామదర్శిని సైట్లో అప్లోడ్ చేయడం ద్వారా ఆయా శాఖల ద్వారా వాటి పరిష్కారానికి కషి చేస్తారన్నారు. గత రెండు విడతలుగా 150 గ్రామాల్లో గ్రామదర్శిని నిర్వహించామన్నారు. 6 మాసాల్లో జిల్లాలోని గ్రామాలను గ్రామదర్శినిలో అధికారులు సందర్శించారన్నారు. గ్రామాల్లో శానిటేషన్, డ్రైనేజ్, వాటర్ ట్యాంకు క్లీనింగ్ వంటి తక్షణం పరిష్కరించగలిగే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామదర్శినిలో వచ్చే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేసి ప్రణాళికాబద్ధంగా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా జిల్లాను ప్రగతి పథంలో నడిపించటానికి వీలవుతుందన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లో లోపాలు గుర్తించి, మరింత పటిష్టవంతంగా అమలు చేయటానికి గ్రామదర్శిని దోహదపడుతుందన్నారు.

1.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు : జెసి

జిల్లాలో 2022 ఖరీఫ్ లో ఇప్పటి వరకు రైతుల నుండి రూ.397.95 కోట్ల విలువైన 1,95,778 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోళ్లు జరిగాయని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.303.85 కోట్లు రైతులకు చెల్లించి ఈ నెల 22వ తేదీ వరకు క్లియర్ చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవం

రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్

గూడూరు : చదువులో సమానత్వం ఉండాలనే ఉద్దేశంతో, పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మంత్రి జోగి రమేష్ కొనియాడారు. రాష్ట్రప్రభుత్వం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన అధునాతన ట్యాబులను శుక్రవారం గూడూరులోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ బైజూస్ లెర్నింగ్ యాప్‌తో ఎనిమిది భాషల్లో, 8 తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్లు అందజేస్తున్నామన్నారు. ఒక్కో ట్యాబ్ విలువ రూ.16,500, బైజూస్ కంటెంట్ విలువ రూ.15,500 కలిపి ఒక్కొక్క ట్యాబ్ విలువ రూ.32 వేలు ఉంటుందని మంత్రి వివరించారు. మరోవైపు రానున్న రోజుల్లో ఆరో తరగతి నుంచి 12 వ తరగతి వరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయబోతున్నారన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఇంత చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిండుమనస్సుతో ఆశీర్వదించాలని మంత్రి జోగి రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ పరిశీలకులు తన్నీరు నాగేశ్వరరావు, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ట్యాబులు పంపిణీచేస్తున్న మంత్రి జోగి రమేష్‌బాబు

మెప్మా పీడీ విశాలాక్షి పర్యటన

ఉంగుటూరు : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా గ్రామదర్శిని పోగ్రాంలో భాగంగా ఉంగుటూరు మండలంలోని మానికొండలో ఎస్.ఎన్‌విశాలక్ష్మి (పి.డి మెప్మా), తరిగొప్పుల గ్రామాన్ని టి.ఉపేంద్ర రావు (జిల్లా రిజిస్ట్రార్) పొట్టిపాడు గ్రామాన్ని ఐ.జ్యోతిర్మయి, పొనుకుమాడులో పి.వినయ్ కుమార్ (డివైఇఒ గుడివాడ) గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో బాల బాలికల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, జగనన్న గోరుముద్ద, రేషన్ షాపు నిర్వహణ,అంగన్వాడీ ప్రీస్కూల్లో పోషక ఆహారం లేని పిల్లలను గుర్తించడం, గృహ లే అవుట్లను సందర్శించారు. గ్రామాల్లో నీటి సరఫరాను గమనించడం , జగనన్న స్వచ్ఛ సంకల్పంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, నడక యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించారు.

మట్టి ఖర్చులు అందజేత

చల్లపల్లి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కన్నుమూసిన స్థానిక నారాయణరావు నగర్‌కు చెందిన మార్గాని వీరేశ్వరరావుకు వైఎస్సార్ భీమా వర్తించటంతో మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలను కుటుంబ సభ్యులకు శుక్రవారం చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.సుకుమార్ అందించారు.

పలుచోట్ల గామదర్శిని

గుడ్లవల్లేరు : మండలంలోని మూడు గ్రామాల్లో గ్రామదర్శిని కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్,డ్వామా జి.వి.సూర్యనారాయణ , వేమవరం గ్రామంలో ,జిల్లా పౌర సరఫరాల అధికారిణి వి.పార్వతి కౌతవరం గ్రామంలో,జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎ.వి.శంకరరావు శేరిదగ్గుమిల్లి గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లు, వాటర్ ట్యాంక్‌లు,మంచినీటి చెరువులు, హౌసింగ్ లేఔట్లను సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొని భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ వారి పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని జగనన్న కాలనీలో నిర్మాణం అవుతున్న లేఅవుట్లను పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమస్యలపై ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఒ దారపు శ్రీనివాస్, తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తానా, పంచాయతీ విస్తరణాధికారి వి.దిలీప్ కుమార్, ఇతర మండల స్థాయి అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సచివాలయ సిబ్బందితో సమీక్ష

జర్నలిస్టు పాంచజన్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి

ఇటీవల విధి నిర్వహణలో అకస్మాత్తుగా మరణించిన మోపిదేవి మండల ప్రజాశక్తి విలేఖరి కోసూరు పాంచజన్యకు దివిసీమ జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రధాన కూడలిలో పాంచ జన్య సంతాప సభను దివిసీమ జర్నలిస్టులు శుక్రవారం నిర్వహించారు. తొలుతగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పాంచజన్య పనిచేసేవారని గుర్తుచేశారు. పాంచజన్య కుటుంబాన్ని రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో దివిసీమ జర్నలిస్టులు పుట్టి శ్రీనివాసరావు, గడ్డిపాటి సుధీర్ బాబు, ఇమిడిసెట్టి వెంకట్, అప్పికట్ల శ్రీనివాసరావు, దోవా గోవర్ధనరావు, తిమ్మనపూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉప్పాల సుబ్బారావు, కొండపల్లి శ్రీనివాసరావు, ఎం.ఎస్.ఎన్ మూర్తి, విరాటి తులసీరామ్, లక్ష్మణబాబు, కందుల సీతారామయ్య, యర్రంశెట్టి సుబ్బారావు, యర్రంశెట్టి కళ్యాణ్, కుంపటి బాబురావు, బి.డి. ఆర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.పోలి నాయుడు, సిపిఎం మండల కార్యదర్శి బండి ఆదిశేషు, చల్లపల్లి మండల సిఐటియు కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, సిపిఎం నాయకులు గరికిపాటి నాగేశ్వరరావు, పాంచ జన్య తమ్ముడు చింతామణి తదితరులు పాల్గొన్నారు.


పాంచజన్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

నేనూ వాలంటీర్‌నే : కైలే

ప్రజాశక్తి-పెదపారుపూడి

పామర్రు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనను ఒక వాలంటీర్‌గానే నియమించినట్లు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్ల ఎంపిక విషయమై సమావేశం శుక్రవారం జరిగింది. సచివాలయ పరిధిలో ప్రజలకు మరింత సేవ చేయడానికి ముగ్గురిని పార్టీ తరఫున కన్వీనర్లుగా ప్రభుత్వం నియమించనుందన్నారు. ఎంపీపీ గోగం సురేష్, జడ్పిటిసి మండవ దేదీప్య ,సర్పంచ్ అప్పి కట్ల ఆశాజ్యోతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఛీకుర్తి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

'మా గ్రామంలో చెత్త వేయొద్దు'

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం పంచాయతీలోని చెత్త డంపింగ్ కు ఆదిలోనే అడ్డంకి ఎదురయ్యింది. శుక్రవారం పంచాయతీ అధికారులు చెత్తను డంపింగ్ చేయడానికి ట్రాక్టర్లతో గొల్లనపల్లి ఊరు బయట ఉన్న చిక్కవరం పరిధిలోని క్వారీ గోతుల వద్దకు వెళ్లారు. ఒక ట్రాక్టర్లో చెత్త గోతుల్లో డంప్ చేయగా, రెండో ట్రాక్టర్లు చెత్త డంప్ చేసే సమయంలో గొల్లలపల్లి చెందిన కొంతమంది, చిక్కవరానికి చెందిన మరికొందరు వ్యక్తులు వచ్చి చెత్త పోవడానికి వీల్లేదని అడ్డుపడ్డారు. గన్నవరం చెత్తను ఇక్కడ పోస్తారా? అంటూ ప్రశ్నించారు. పంచాయతీ అధికారులు గన్నవరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, రెవెన్యూ ఆర్డీవో సూచనల మేరకు చెత్తను ఇక్కడ డంప్ చేస్తున్నామని చెప్పారు. అయినా ఆ గ్రామస్తులు అంగీకరించకపోవడంతో ట్రాక్టర్ చెత్తను వెనక్కి తీసుకొచ్చేశారు. చెత్త డంపింగ్ సమస్యకు ఆదిలోనే హంసపాదు ఎదురైందని అంటున్నారు. ఆర్డీవో, రెవిన్యూ అధికారులు రంగంలోకి దిగి చెత్త డంపింగ్ అవసరమైన స్థలాన్ని పంచాయతీకి అప్పగిస్తేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజాప్రతినిధులు అంటున్నారు.

ఎంఎల్ఎ వంశీ ఆర్థిక సాయం

గన్నవరం, హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్‌లో యువకుల కొట్లాటలో కంటికి బలమైన గాయమై ఇబ్బంది పడుతున్న పింగుల శరత్ (20) కంటి ఆపరేషన్‌కు ఎమ్మెల్యే వంశీ రూ.25వేలు ఆర్థిక సహాయం చేశారు. శుక్రవారం ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర నాటక రంగం కన్వీనర్ నక్కా గాంధీ, గన్నవరం ఎంపీపీ అనగాని రవి చేతుల మీదుగా బాధితకుటుంబానికి పార్టీ కార్యాలయంలో అందజేశారు. విజయవాడ పరిధిలోని ఎల్. వి.ప్రసాద్ కంటి హాస్పిటల్‌లో వైద్యులతో మాట్లాడి కంటి ఆపరేషన్ చేసేలా ఎమ్మెల్యే వంశీ కృషి చేశారని వారు తెలిపారు. హనుమాన్ జంక్షన్‌లో చర్మకార వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న అబ్రహం కుమారుడు శరత్‌కు ఎమ్మెల్యే ముందుకు వచ్చి చేయూత అందించడం అభినందనీయమని వివరించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండలం వైసిపి నాయకులు, గన్నవరం పార్టీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నగదును అందజేస్తున్న వైసిపి నాయకులు

పాడి రైతులకు రూ.5 ధర పెంపు

గన్నవరం : కృష్ణామిల్క్ యూనియన్ పాల కేంద్రాల్లో పాలు పోసే రైతులకు జనవరి నుంచి పది పాయింట్లు వెన్న శాతం వచ్చేవారికి లీటరుకు రూ.73 నుంచి రూ.78కు రూ.5 చొప్పున పెంచుతున్నట్లు ఆ యూనియన్ జిల్లా డైరెక్టర్ పాలడుగు నాని తెలిపారు.

టిడిపి నేతకు మాతృ వియోగం

పెనమలూరు : టీడీపీ సీనియర్ నేత మారుపూడి ధనకోటేశ్వరరావు తల్లి సువర్చలాంబ (88) తుదిశ్వాసవిడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పెనమలూరులోని స్వగృహం వద్ద శుక్రవారం మరణించారు. ధనకోటేశ్వరరావు పెనమలూరు మండలంలో టీడీపీలో క్రీయాశీలక నాయకుడిగా పనిచేశారు. శనివారం ఉదయం 9 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిజిఎం వై.అచ్చుతరావు, చిత్రంలో ఎడిషన్ మేనేజర్ జి.శివరామకృష్ణ, కన్వీనర్ ఎం.బి.నాథన్ తదితరులు

సిబ్బంది కృషితోనే ప్రజాశక్తి పురోగమనం

నూనత సంవత్సర వేడుకల్లో సిజిఎం వై.అచ్చుతరావు

ప్రజాశక్తి - విజయవాడ : సిబ్బంది కృషితో ప్రజాశక్తి పురోగమిస్తోందని పత్రిక చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు అన్నారు. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రం సెల్లార్‌లోని ప్రజాశక్తి కార్యాలయంలో శుక్రవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. వేడుకల్లో భాగంగా ప్రజాశక్తి క్యాలండర్‌ను సిజిఎం అచ్యుతరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆదరణ, ప్రకటనకర్తల అభిమానం, సహాయ సహకారాలు, సిబ్బంది కృషి ఫలితంగా ప్రజాశక్తి ముందుకు పురోగమిస్తోందని అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ముందుగా ప్రజాశక్తి సిబ్బందికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ ఎడిషన్ మేనేజర్ జి.శివరామకృష్ణ మాట్లాడుతూ కోవిడ్ కష్టకాలాన్ని సైతం తట్టుకొని నిలబడడంలో ప్రజల ఆదరాభిమానాలకుతోడు సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. ప్రకటనలు ఇచ్చి ఆదరించిన ప్రకటనకర్తలకు, పాఠకులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఈనెల 21వ తేదీన ఆకస్మికంగా మరణించిన ప్రజాశక్తి మోపిదేవి మండల విలేకరి పాంచజన్యకు సిబ్బంది నివాళులర్పించారు. కొద్దిసేపు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజాశక్తి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కన్వీనర్ ఎంబి.నాథన్, సమన్వయ కమిటీ సభ్యులు వై.శ్రీనివాసరావు, డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్ (రాంబాబు), డి.యోహాన్, చుక్కా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రజాశక్తి నూతన సంవత్సర కేలండర్‌ను తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆవిష్కరించారు. శుక్రవారం తోటమూలలో గల జి.బి.ఆర్ కళ్యాణ మండపంలో గంపలగూడెం మండల పరిధిలో గల సచివాలయల కన్వీనర్ల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేలండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు తుమ్మల చంద్రశేఖర్, ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట శామ్యూల్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చెరుకు నరసారెడ్డి, కొనిజర్ల, ఊటుకూరు, గ్రామాల వైసీపీ నాయకులు బొల్లా కరుణాకర్, ఆలపాటి ఉమామహేశ్వరరావు, తిరువూరు ఏఎంసి ఉపాధ్యక్షులు చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో గత వారం రోజులుగా జరుగుతున్న దొంగతనాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయగా దొంగతనాలకు పాల్పడిన వారిని అరెస్టు చేసినట్లు జగ్గయ్యపేట సిఐ నాగ మురళి తెలిపారు. సిఐ నాగ మురళి మీడియాతో మాట్లాడుతూ జగ్గయ్యపేట ఎస్ఐ బివి రామారావు సిబ్బంది సురేష్, లక్ష్మీనారాయణ, హరి కష్ణ స్పెషల్ టీంగా ఏర్పడి శుక్రవారం కోదాడ రోడ్‌లోని మార్కెట్ యార్డ్ వద్ద వాహనములను తనికీ చేయుచుండగా మోటార్ సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించారు.

కేసుల రాజీలో కృష్ణాకు ప్రథమ స్థానం

ఎస్‌పి జాషువా

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: లోక అదాలత్‌లో అత్యధిక కేసులను రాజీ చేయటంతో కృష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఎస్పీ పి.జాషువా అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2021 కంటే 2022లో 17 శాతం క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందన్నారు. గత ఏడాదితో పోలిస్తే 2022లో 77 కేసులు ఎక్కువగా నమోదయ్యాయని తెలిపారు. మహిళల పట్ల జరిగిన నేరాల్లో 1259, బాలలపై లైంగిక నేరాల్లో 154 కేసులు నమోదయ్యాయన్నారు. గతంలో దిశా బీట్లు, పెట్రోలింగ్ 2796 ఉండగా ఈ ఏడాది 3413కు పెంచామన్నారు. 64 కేసుల్లో రూ.1.09 కోట్ల విలువ కలిగిన 4,719 కిలోల గంజాయిని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది 30 కేసులలో 78 మందిని అదుపులోకి తీసుకుని 711 కిలోల గంజాయి సీజ్ చేయటం జరిగిందన్నారు. ప్రొహిబిషన్ సంబంధించి 280 కేసులు నమోదు కాగా 360 మందిని అదుపులోకి తీసుకుని 1,695 లీటర్ల



మాట్లాడుతున్న ఎస్‌పి జాషువా

నాటుసారా, 2 వాహనాలు సీజ్ చేయటం జరిగిందన్నారు. జిల్లాలో 3 దోపిడీ, 442 దొంగతనాలు, 27 హత్యలు నమోదయ్యాయని తెలిపారు. ఈ సంవత్సరంలో ఇప్పటిదాకా 844 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, అందులో మరణం సంభవించిన ప్రమాదాలు 274 ఉన్నాయన్నారు. జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు నేరచరిత్ర కలిగిన రౌడీ షీటర్లపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ఐదు కేసుల్లో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్న ఇతర రాష్ట్రాలకు చెందిన తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

13 శాతం తగ్గిన నేరాలు

విజయవాడ సిపి కాంతిరాణా టాటా

ప్రజాశక్తి-విజయవాడ : గతేడాదితో పోల్చితే 13 శాతం నేరాలు తగ్గాయని విజయవాడ సిపి కాంతి రాణా టాటా తెలిపారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్లో మీడియాతో మాట్లాడుతూ లోక్ అదాలత్‌ల్లో చాలా కేసులు పరిష్కారమయ్యాయన్నారు. ఈ ఏడాది 270 చోరీ కేసులు నమోదయ్యాయని, రూ.9 కోట్లు చోరీకి గురికాగా రూ.8 కోట్లు రికవరీ చేశామని తెలిపారు. 41 హత్య కేసులు నమోదయ్యాయని, గతంతో పోలిస్తే ఈ కేసులు 10 శాతం తగ్గాయన్నారు. 73 ఫోక్సో కేసులు నమోదయ్యామని, 374 రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మరిన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ ఏడాది 159 సైబర్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని అరెస్టు చేయడంతో పాటు స్వాధీనం చేసుకున్నట్లు గంజాయిని దహనం చేసినట్లు తెలిపారు. 14 మంది రౌడీషీటర్స్‌ని నగర బహిష్కరణ చేశామన్నారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారిపై నిఘా ముమ్మరం చేశామన్నారు. కొన్ని ప్రాంతాల్లో దిశ పోలీసులు పెట్రోలింగ్ చేయడం మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. 1800 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. యాంటి డ్రగ్స్‌పై అవగాహనా కార్యక్రమాలు చేపట్టామన్నారు. మొత్తంగా 2022లో క్రైం గణాంకాలు 30 శాతం తగ్గాయని తెలిపారు.

పొడిబారిన కళ్లకు చికిత్స అవసరం : సౌజన్య

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: పొడికన్ను వ్యాధి కేవలం రోగి చూపును ప్రభావితం చేయడమే కాకుండా వారి జీవన నాణ్యతకు కూడా అవరోధిస్తుందని ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ సౌజన్య అన్నారు. ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల నందు శుక్రవారం కంటి వ్యాధులపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ చలికాలంలో పొడికళ్లు అసాధారణంకాదన్నారు. మొబైల్ లేదా కంప్యూటర్ స్క్రీన్లను సుదీర్ఘకాలం ఉపయోగించడం, దీర్ఘకాలం ఉపయోగించడం , కీళ్ల నొప్పులకు కారణమయ్యే శారీరక రోగాలు, కొన్ని వ్యాధులకు ఔషధాల వాడం పొడి కళ్లకు దారితీయవచ్చని తెలిపారు. పొడికళ్ల చికిత్సకు ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల నందు సమగ్రమైన చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. చలికాలంలో ముఖ్యంగా వాహనాలు నడిపేసమయంలోనూ, రక్షణ కొరకు కళ్లద్దాలను ధరించాలన్నారు. కంప్యూటర్ లేదా మొబైల్ ఉపయోగిస్తున్న సమయంలో కొద్దిగా విరామం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తమ వద్ద పూర్తిస్థాయి వైద్య పరీక్షలన నిర్వహించి వైద్యం అందిస్తామన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: డాక్టర్ కె.యల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు నందు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.పి.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎస్‌జిఎస్ మరియు వాగ్దేవి కళాశాల విద్యార్థులకు ఎనిమిది వారాల శిక్షణ కార్యక్రమము పూర్తయిన సందర్భంగా శుక్రవారం వీడ్కోలు కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.పి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ వానపాముల ఎరువు తయారీ, ఉద్యాన పంటల పెంపకం మరియు అభివద్ధి, సేంద్రియ వ్యవసాయం, పుట్టగొడుగుల పెంపకం, పంటల యొక్క వాతావరణ స్థితి, సమగ్ర వ్యవసాయం, పశు పోషణ, పట్టుపురుగుల పెంపకం, తేనెటీగల పెంపకం వంటి అంశాలపై ఎనిమిది వారాల పాటు శిక్షణ ఇవ్వటం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం మొదటి బ్యాచ్



శిక్షణ పూర్తయిందన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా.పి.ఎన్.శివప్రసాద్, డా.ఇందూరి వెంకటరెడ్డి, డా.ఎన్.రాజశేఖర్, డా.కె.లక్ష్మీ కళ, డా.టి.జస్వంత్‌రెడ్డి, డా.ఆర్.ప్రభావతీ, ఎం.రాజనరసింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి నాంది

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్లాది

ప్రజాశక్తి-విజయవాడ: ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా విప్లవానికి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాంది పలికారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అజిత్ సింగ్ నగర్లోని ఎం.కె.బేగ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 183 మంది 8 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, స్థానిక కార్పొరేటర్ షాహినా సుల్తానాలతో కలిసి శుక్రవారం ఆయన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది మాట్లాడుతూ.. సంపన్న దేశాలకు మాత్రమే పరిమితమైన డిజిటల్ ఎడ్యుకేషన్ ను పేద విద్యార్థులకు చేరువ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు గ్లోబలైజేషన్ లో పోటీ పడేందుకు డిజిటల్ విద్య ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అశోక్, నాయకులు ఎండి హఫీజుల్లా, కొండా జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అరండల్ పేట ఎ.పి.జె.అబ్దుల్ కలాం ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలో 23 మంది విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ బంకా శకుంతల భాస్కర్‌తో కలిసి మల్లాది విష్ణు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, నాయకులు అబ్దుల్ నజీర్, నాగేశ్వరరెడ్డి, యక్కల శంకర్, యక్కల మారుతి, మహమ్మద్ రఫీ, లక్ష్మణ, ఉల్లి ప్రసాద్, చల్లా సుధాకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్ష

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండల కేంద్రాన్ని తరలించవద్దని కోరుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం దీక్షలో పాల్వాయి కృష్ణ, సెక్ సులేమాన్ షేక్ జానీమియా, రంగారావు, అద్దంకి ప్రసాదు, రవికుమార్, మాచర్ల నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు కూర్చున్నారు.

పేకాట క్లబ్‌పై దాడి

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలో పేకాట క్లబ్ పై పోలీసులు దాడి చేసి 11 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 36,500 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు స్థానిక ఓసి క్లబ్ లో పేకాట ఆడుతున్నట్లు రాబడిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు. ఈ సమయంలో ఓసి క్లబ్ పై అంతస్తులో పేకాట ఆడుతున్న 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 36500 రూపాయల నగదు స్వాధిన పరుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి-కంచికచర్ల: ద్విచక్ర వాహనంపై వెళుతున్న మహిళ మెడలో నుంచి బంగారు చైను లాక్కెళ్ళిన సంఘటన మండలంలోని పేరకలపాడు సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. నందిగామ రైతు పేటకు చెందిన ఏలూరు లైలా ఆమె భర్త సుబ్బారావు కంచికచర్ల గ్రామంలో బంధువులను పరామర్శించి తిరిగి నందిగామ కు బైక్ పై వెళుతున్నారు. పేరకలపాడు దాటిన తర్వాత వెనుక నుండి వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని అనుసరిస్తూ మరొక ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు లైలా మెడలో ఉన్నటువంటి 48 గ్రాముల బంగారు చైనును అమాంతం లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. జరిగిన ఘటనలో కిందపడిన లైలాకు స్వల్ప గాయాలు కాగా ఇరువురు దంపతులు కంచికచర్ల పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆధునిక వసతులతో వీడియో కాన్ఫరెన్స్‌హాలు

కోడూరులో దాతల విరాళాలతో నిర్మాణం

ప్రజాశక్తి-కోడూరు

అనుకున్నది సాధించాలనే తపన అందరికీ ఉంటుంది. కానీ చివరి వరకు పోరాడి విజయం సాధించే విషయంలో చాలామంది వెనుకంజలోనే ఉంటారు. కోడూరు తహశీల్దార్ లతీఫ్ పాష మాత్రం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలంటే అన్ని వేళల్లో ముందుంటారని చెప్పటంలో అతిశయోక్తికాదు. గతంలో రైతుల కోసం ప్రజా దర్బార్ అనే కార్యక్రమం పెట్టి ప్రతిరోజూ సాయంత్రం గంటసేపు ప్రజల వద్ద నుంచి అర్జీలు తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చిట్టి ఎన్నో సమస్యలు పరిష్కరించారు. ఇటీవల కాలంలో కోడూరు మండలంలో ఏ శాఖ వారైనా ఉపయోగించుకోవడానికి వీలుగా వీడియో కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటుకు పూనుకున్నారు. రెవెన్యూ కార్యాలయం పైన ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించారు. అందరికీ ఉపయోగపడే భగవంతిని నిర్మించాలంటే అది చాలా ఖర్చు, ప్రయాసలతో కూడుకున్న పని అని గ్రహించి కోడూరు మండలంలో ఉన్న ప్రముఖుల వద్ద తన ఆలోచనను పంచుకున్నారు. ప్రభుత్వ అధికారులకు అందరికీ ఉపయోగపడే పని కోసం తహశీల్దార్ లతీఫ్ పాష కష్టపడుతున్నారని గ్రహించి పలువురు దాతలు ఈ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ముందుకొచ్చారు. కోడూరు మండలం రైస్ మిల్లర్ అసోసియేషన్ రూ.60 వేలు, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ వారు రూ.30 వేలు, వీఆర్వో అసోసియేషన్ రూ.30 వేలు, అడపా వేణుగోపాలరావు రూ.30 వేలు, జివి అకాడమీ స్కూల్ చైర్మన్ వెంపటి గోపీచంద్ రూ.25 వేలు, లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి రూ.18 వేలు, కోడూరు జెడ్పీటీసీ సభ్యులు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ రూ.10 వేలు, కోడూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుభాషిణి రూ.10 వేలు, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ రూ.10 వేలు, మెడికల్ అసోసియేషన్ రూ.10 వేలు, కిరాణా వర్తక సంఘం 10 వేలు, పూడత్తు మస్తాన్ 10 వేలు, బడే సాయి 5 వేలు, దావు మల్లికార్జున రూ.5 వేలు భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందజేశారు. దాతలు ఇచ్చిన నిధులతోనూ, పిట్టలంక గురజా సుబ్రహ్మణ్యేశ్వరరావు, మచిలీపట్నం మీర్ ఖాదర్ అలీ, విఆర్ఒ సుబ్బారావు పర్యవేక్షణలో ఈ నిర్మాణం జరిగింది.



మండల కేంద్రమైన కోడూరులో రూపుదిద్దుకున్నవీడియోకాన్ఫరెన్స్ హాలు

దాతల సహకారంతో తీర్చిదిద్దాం

కోడూరు తహశీల్దార్ లతీఫ్‌పాష



కోడూరు మండలం లోని అన్ని శాఖల ప్రభుత్వాధికారులు వినియోగించుకోవడానికి వీలుగా వీడియో కాన్ఫరెన్స్ హాలును ఒక ప్రైవేట్ ఏసీ ఫంక్షన్ హాలు లాగా ఎంతో ఆకర్షణీయంగా మారడానికి కషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈనెల 27న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబులు నూతనంగా నిర్మించిన వీడియో కాన్ఫరెన్స్ హాలును ప్రారంభించారు.

రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలి : సుధీర్

ప్రజాశక్తి-గన్నవరం

రైతుల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తే గుర్తింపు ఉంటుందని గన్నవరం వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్ అన్నారు. శుక్రవారం స్థానిక కోనాయి చెరువు సమీపంలోని సహకార సొసైటీలోని రైతులకు రూ.9,01,692 డివిడెండ్లను సొసైటీ ఛైర్మన్ కాసరనేని పద్మప్రియ పంపిణీ చేశారు. సుధీర్ మాట్లాడుతూ గ్రామీణ రైతులకు సహకార సొసైటీలు అనేక సేవలు అందిస్తున్నాయన్నారు.



రైతులకు డివిడెండ్లను పంపిణీచేస్తున్న సుధీర్, పద్మప్రియ తదితరులు

గన్నవరం సొసైటీకి రైతులకు సేవలందించటంలో జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. సొసైటీ చైర్మన్ పద్మప్రియ మాట్లాడుతూ 2008-09 నుండి 2019-20 సంవత్సరానికిగాను సొసైటీ సాధించిన లాభాల్లో 1,176 మంది రైతులకు డివిడెండ్ రూపంలో పంపిణీ చేసినట్లు తెలిపారు. సొసైటీలో రైతుల షేర్ క్యాపిటల్ రూ.1.24 కోట్లు ఉండగా, డిపాజిట్లు రూ. 44 లక్షలు ఉన్నాయన్నారు. రైతులకు వివిధ రకాల రుణాలు క్రింద రూ.18.55 కోట్లు అందజేసినట్లు వివరించారు. రైతుల సంక్షేమానికి సొసైటీ ద్వారా అన్ని రకాల తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చిమటా శ్రీనివాసరావు, జలసూత్రం నరసింహారావు పాల్గొన్నారు. కేడీసీసీ బ్రాంచ్ మేనేజర్లు ఎంవి.ప్రశాంత్ కుమార్, వీడీఎస్ వీరబాబు, సొసైటీ కార్యదర్శి గుండపనేని కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు అమలు అభినందనీయం : జంపాన

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ఆర్.మహబూబ్ బాషా బాధ్యతలు స్వీకరించిన 50 రోజుల్లోనే గత 30 రోజులుగా సమాచార కమిషన్‌లో తెలుగును పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారని సామాజిక కార్యకర్త జంపాల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రప్రభుత్వ శాఖల్లో ఉత్తర్వులను తెలుగులోనే జారీచేయాలని ఆయన ఆదేశాలు జారీచేశారని పేర్కొన్నారు. క్రీస్తుపూర్వం 400 సంవత్సరాల నుండి ఉనికిలో ఉన్న అత్యంత ప్రాచీనమైన తెలుగుభాషను అమలుచేయాలని పదే పదే ఉత్తర్వులు ప్రభుత్వం జారీచేయటమేగానీ, ఆచరణలో ఇప్పటివరకు అమలుకాలేదని పేర్కొన్నారు. తొలిసారిగా స.హ. చట్టం క్రింద ఫిర్యాదుదారులకు (నోటీసులను) విచారణాతాఖీదులను తెలుగులోనే జారీచేస్తున్నారని తెలిపారు. కమిషన్, కార్యాలయ ఉత్తర్వులు, ఆదేశాలను కూడా తెలుగులోనే జారీచేస్తున్నారని వివరించారు. సమాచార కమిషన్‌లోని ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్లు, మిగతా సిబ్బంది గత 30 రోజులుగా తెలుగు టైపును ప్రాక్టీస్ చేస్తున్నారని వివరించారు.



బాషాతో జంపాన

ఆక్వా రైతుల్ని తక్షణమే ఆదుకోవాలి : జనసేన

ప్రజాశక్తి-నాగాయలంక

పాదయాత్రలో ఆక్వా రైతులకు రూపాయికే యూనిట్ విద్యుత్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి అడ్డంగా మోసం చేశారని జనసేన పార్టీ నాయకులు మండలి రాజేష్ విమర్శించారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రమైన నాగాయలంకలో ఆక్వా రైతులు, జనసేన నాయకులతో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆరు నెలలుగా ఎప్పటి నుంచో వస్తున్న విద్యుత్ సబ్సిడీ కూడా ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం నిలువునా ముంచిందన్నారు. ఆక్వా రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. రైతులకు కులాలు అంటగట్టిన వైసీపీ ప్రభుత్వం ఆక్వా రైతుల వ్యవహారంలో జిల్లాల వారీగా వివక్ష చూపుతోందన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒక్క గుంటూరు జిల్లాకి మాత్రమే సబ్సిడీ ఇవ్వడానికి కారణం ఏమిటో చెప్పాలని కోరారు. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావుకు పెద్ద ఎత్తున ఆ జిల్లాలో చెరువులు ఉండడమే అందుకు కారణమని వివరించారు. పక్క నియోజకవర్గంలో సబ్సిడీ వస్తుంటే అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు చోద్యం చూస్తున్నారని వివరించారు. ఆక్వా రైతుల సమస్యలపైన తమ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్సిడీ విడుదల కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, పద్యాల వెంకట ప్రసాద్, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, చింతా వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు శ్రీ రేమాల మురళీ, లేబాక అంకాలరావు, బండ్రెడ్డి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండలి రాజేష్

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో రాష్ట్రప్రభుత్వం అన్యాయం చేసిందని ఎపి కౌలు రైతు సంఘం నాయకులు బి.వి.శ్రీనివాస్ విమర్శించారు. గుడ్లవల్లేరు మండలంలోని కవుతరం గ్రామంలో ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికె)ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం రైతులకు సంచులు అందించడంలోనూ, రవాణా చేయడంలోనూ, ధాన్యానికి రేటు నిర్ణయించడంలో పూర్తిగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కొన్ని నిబంధనలను సడలించి రైతులకు అనుకూలంగా నిర్ణయించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రైతు భరోసా కేంద్రం అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న కౌలురైతులు

లిటిల్ ఫ్లవర్‌లో ఫ్రూట్స్‌డే

ప్రజాశక్తి-కోడూరు

కోడూరులోని లిటిల్ ఫ్లవర్ స్కూలులో విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఫ్రూట్ డే పేరుతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను వివిధ పండ్లు ఆకారాలతో ముస్తాబు చేసి పండ్లు తినడంతో వచ్చే లాభాలను విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపల్ కొరివి అనిల్ కుమార్ వివరించారు. అనంతరం కరస్పాండెంట్ బొర్ర అజయ కుమారి చేతుల మీదగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, తల్లి దండ్రులు పెద్ద ఎత్తున వీక్షించి చిన్నారులను అభినందించారు.




ఫ్రూట్స్‌డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

గన్నవరం వాకర్స్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ప్రచురించిన 'డైరీ - 2023' ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి వాకర్స్ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభకు అధ్యక్షత వహించిన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మడుపల్లి బాల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి తెచ్చిన ఈ డైరీలో ఆరోగ్య సంబంధ విషయాలతో పాటు, వాకర్స్ చేపట్టిన కార్యక్రమాలు గురించి కూడా వివరించామన్నారు. ఈ కృషిలో భాగస్వాములైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉడతా రామకృష్ణ దంపతులను సన్మానించారు. అనంతరం ఇటీవల నెల్లూరులో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ మహాసభల సందర్భంగా నిర్వహించిన నడక పోటీల్లో ద్వితీయ, తతీయ బహుమతులు సాధించిన ముక్కామల సుబ్బారావు, జాస్తి పిచ్చియ్య, జీవీ రవిబాబు, గంపా సాంబశివరావు లకు శాలువాలు కప్పి షీల్డ్‌లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మడుపల్లి బాలకష్ణ తో పాటు కార్యదర్శి చిప్పాడ చంద్రశేఖరరావు, కోశాధికారి గంప సాంబశివరావు, వాకర్స్ వ్యవస్థాపక కార్యదర్శి టీ ఎస్ ఆర్ కె ప్రసాద్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు చిమటా రామారావు, వాకర్స్ ఉపాధ్యక్షుడు బోకినాల కోటేశ్వరరావు, న్యాయవాది తిరువీధి వెంకయ్య పాల్గొన్నారు.



ఉడతా రామకృష్ణ దంపతులను సత్కరిస్తున్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి-గన్నవరం

1978-79లో విద్యాభ్యాసం చేసిన పదవ తరగతి విద్యార్థులు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గొల్లనపల్లి సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్ ను శుక్రవారం అందజేశారు. పూర్వ విద్యార్థులు చిట్నేని పూర్ణచంద్రరావు, తమ్మిశెట్టి మురళీకృష్ణ తదితరులు చేసిన ఈ వితరణ స్ఫూర్తిదాయకమని, తాము చదివిన పాఠశాలని మరువక విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్య జగదీశ్వరరావు,హాస్టల్ వార్డెన్ డేనియల్, విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.



నేటి నుండే అక్రిడిటేషన్లు రెన్యువల్ చేయాలి : ఎపిడబ్ల్యుజెఎఫ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జర్నలిస్టుల అక్రిడిటేషన్లను శనివారం నుండే రెన్యువల్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) విజయవాడ అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు కె.సాంబశివరావు (కలిమిశ్రీ), ఎం.బి.నాథన్, ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబరు 31వ తేదీతో అక్రిడిటేషన్ల గడువు ముగుస్తుందని, ఈ నేపథ్యంలో ఈలోగానే రెన్యువల్ చేస్తే జర్నలిస్టులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గడువు తర్వాత చేస్తే జర్నలిస్టులు సొంత ఖర్చులతో ప్రయాణం చేసి రెన్యువల్ చేయించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.



సచివాలయాలను పరిశీలించిన డిఎల్‌డిఒ అనురాధ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ గ్రామాల్లో డిఎల్‌డిఒ కొడాలి అనురాధ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. నిడమానూరు గ్రామపంచాయతీ పరిధిలోని 3 సచివాలయలను, గూడవల్లి -2 సచివాలయలను, ఎనికెపాడు - 2 సచివాయాన్ని సందర్శించారు. సిబ్బందికి సంబంధించి వివిధ రికార్డులను పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. పింఛన్ల రీ వెరిఫికేషన్ విధానాన్ని కూడా ఆమె పరిశీలించారు.

వెంకమ్మ హుండీ ఆదాయం రూ.7.62 లక్షలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : రామవరప్పాడులో గల శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మ వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈకార్యక్రమంలో 3 నెలల 3 రోజులకుగాను రూ.7,62,315 ఆదాయం వచ్చింది. లెక్కింపు కార్యక్రమాన్ని శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థాన ఇఒ భవాని పర్యవేక్షించారు. వెంకమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు బోయిన బాను ప్రదీప్, సభ్యులు నూకల పుల్లయ్య, దొండపాటి అచ్చుత్, మంగిసెట్టి చైతన్య, చాగంటి పాటి పద్మావతి, మేండే వరలక్ష్మి, సాయి సేవ దల్ సభ్యులు పాల్గొన్నారు.



5975 మంది విద్యార్థులు డ్రాపవుట్లుగా గుర్తింపు

కలెక్టర్ ఢిల్లీ రావు

ప్రజాశక్తి - విజయవాడ

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండేలా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు అధికారులను ఆదేశించారు. మధ్యలో బడి మానివేసిన (డ్రాప్ అవుట్) పిల్లలకు సంబంధించి శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ నుండి గూగుల్ కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, విద్యా శాఖాధికారులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లలో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేటివరకూ 5975 మంది బడిబయట పిల్లలు ఉన్నట్లు తెలిపారు. వీరిలో జిల్లాలోని 15 మండలాల్లో 2402 మందికిపైగా విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించారని తెలిపారు. డ్రాపవుట్లను ఇంకా నమోదు చేయని జగ్గయ్యపేట, విజయవాడ రూరల్ మండలాల అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. డ్రాప్ అవుట్‌లోని 1961 మందిని వివిధ కారణాలతో గుర్తించలేక పోయామని అధికారులు వివరించారు. 14 ఏళ్లకన్నా ఎక్కువ వయస్సు ఉన్న 381 మంది వివరాలను పరిశీలించాలని ఆదేశించారు. వీరులపాడు, కంచికచర్ల మండలాల్లో 8, 9 తరగతుల విద్యార్థులు బడి మానివేశారని, వీరిని కూడా పాఠశాలల్లో చేర్పించాలన్నారు. జిల్లాలో 56 మంది బడి మానివేసిన విద్యార్థులు తిరిగి బడిలో చేరేందుకు అనాసక్తత కనబరిచారని పేర్కొన్నారు. వీరిలో 43 మంది కంచికచర్లలోనే ఉన్నారని పేర్కొన్నారు. విస్సన్నపేట మండలం వేమారెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువుకుంటూ రవాణా సౌకర్యం లేక మానివేసిన విద్యార్థికి తక్షణమే రవాణా సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన 22 మంది విద్యార్థులను భవిత, మేడోనా, విజయ మేరీ వంటి ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. 25 మంది అనారోగ్య కారణాలతో బడి మానివేసిన విద్యార్థులను గుర్తించి మళ్లీ పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. గూగుల్ కాన్ఫరెన్స్‌లో డిఇఒ సి.వి.రేణుక, డిప్యూటీ డిఇఒ కె.రవికుమార్, ఎంఇఒలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో పలు ప్రాజెక్టులకు చేపడుతున్న భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలనీ జాయింట్ కలెక్టర్ ఎస్. నుపుర్ అజయ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి శుక్రవారం ఆమె రెవెన్యూ, రైల్వేస్, జాతీయ రహదారులు తదితర శాఖల అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారులకు మిగిలిఉన్న భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ కె.మోహన్ కుమార్, విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్, తిరువూరు, నందిగామ ఆర్‌డిఒలు వై.వి. ప్రసన్న లక్ష్మి, ఏ.రవీంద్ర రావు పాల్గొన్నారు.



అన్న క్యాంటీన్‌కు విరాళం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : అధికారంలోకి వస్తే ప్రతి మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మైలవరం అన్న క్యాంటీన్‌కు ఆస్ట్రేలియాలో చదువుకుంటున్న విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామ టిడిపి మాజీ అధ్యక్షులు కొత్తపల్లి పూర్ణచంద్రరావు కుమారుడు శుక్రవారం రూ.50వేలు విరాళంగా అందజేశారు.

యువగళం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : గొల్లపూడి వన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం 'యువగళం" పోస్టర్‌ను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆవిష్కరించారు.



పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని ఐ సిడి ఎస్ ప్రాజెక్టు-2లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు పోస్టులను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సిడిపిఓ జి. మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు-2 తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల పరిధిలో అంగన్ వాడి కార్యకర్త, సహాయకురాలు పోస్టుల భర్తీకి సంబంధించి తూర్పు నియోజకవర్గంలోని జార్జిపేటలో అంగన్ వాడి కార్యకర్త పోస్టుకు బి.సి. (బి) క్యాటగిరిలో, జార్జి పేట నందు అంగన్ వాడి సహాయకురాలు పోస్టుకు ఓ.సి. క్యాటగిరిలో, బాడవ పేట ఎస్.సి. క్యాటగిరిలో, బి ఎన్ ఆర్ నగర్ (1) బి.సి.(డి) క్యాటగిరి, బాలాజీనగర్-3, ఆటోనగర్-1, గుణదల-4, కార్మిక నగర్, భాస్కరరావు పేట నందు ఓ.సి. క్యాటగిరీలలో, క్రిస్టియన్ పేట ఎస్.సి. క్యాటగిరి లోను సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని విజయదుర్గా నగర్, మారుతి నగర్ నందు బి.సి. (బి) క్యాటగిరి, అరండల్ పేట నందు బి.సి. (ఏ) క్యాటగిరి లలో రోస్టర్ ప్రకారం ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అంగన్ వాడి కార్యకర్త సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేయు అభ్యర్థులు స్థానికురాలైన వివాహిత మహిళలు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 1-7-2022 నాటికి 21 సంవత్సరాలు నిండి, 35 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు కులధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువ పత్రం, ఆధార్, రేషన్ కార్డు జతచేయాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ కార్యాలయము నందు మాత్రమే దరఖాస్తు ఫారములను పొందవలసి ఉంటుందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను జనవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపుగా ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయం నందు సమర్పించాలని, ఇతర వివరాలకు 9440814596 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని ఆమె కోరారు.



క్రికెట్ విజేత షణ్ముఖ సిసి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నున్నలో జరిగిన భీమవరపు షణ్ముఖ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో నున్నకు చెందిన షణ్ముఖ సీసీ విజేతగా నిలిచింది. అలాగే విజయవాడకు చెందిన టీమ్ సీసీ రెండో స్థానంలో నిలిచింది. భీమవరపు షణ్ముఖ రెడ్డి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ప్రధమ స్థానంలో నిలిచిన షణ్ముఖ సీసీకి రూ.15,116, రెండో స్థానంలో ఉన్న టింకు సీసీకి రూ.10,116 నగదు బహుమతులను షణ్ముఖ రెడ్డి తండ్రి కోటిరెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు వాసు, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

సమప్రాధాన్యతగా అభివృద్ధి, సంక్షేమం అమలు

పనులు మొదలు పెట్టడంతోపాటు నాడు-నేడు పనుల్లో భాగంగా రూ.13 కోట్లతో 89 మున్సిపల్ పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ఇతర జాతీయ నాయకులతో కూడిన చిత్రాలతో 6 కిలోమీటర్ల పొడవున రూ.90 లక్షలతో సుందరీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. రూ.2.31 కోట్లతో జగనన్న హరిత నగరాలు, ఆవెన్యూ ప్లాంటేషన్ పనులు నిర్వహించామన్నారు. నగర పరిశుభ్రత, పరిరక్షణ, సుస్థిరాభివృద్ధి, సుందరీకరణ, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్, ఆజాదికా అమృత్ మహోత్సవ్ తదితర 11 రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం కింద రీ సర్వే, కృష్ణా రిటైనింగ్ వాల్ రెండో దశ నిర్మాణం పూర్తి, మూడో దశకు శంకుస్థాపన త్వరలో చేపట్టాల్సి ఉందన్నారు. పట్టణ సమాజాభివృద్ధి విభాగంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక, సున్నా వడ్డీ రుణాలు తదితర రూపాల్లో ప్రజలకు ఆర్థిక తోడ్పాటు అందించినట్లు తెలిపారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్నులు, నీటిఛార్జీలు, నీటి మీటర్లు, సీవరేజ్ పన్నులను అంచనాకనుగుణంగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాల సభ్యులకు విద్యార్హతల ఆధారంగా 21 కారుణ్యనియామకాలు మంజూరు చేశామన్నారు. 2021 డిసెంబరు నుంచి ఈఏడాది డిసెంబరు వరకు రూ.11.87 లక్షల మేర వినియోగదారుల నుంచి ఛార్జీలు వసూలు చేసినట్లు మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు.

కల్లాల్లో ధాన్యం...రైతుల్లో దైన్యం

చిరిగిపోయి ఉన్నాయి.



పలుకుబడి ఉంటేనే సంచులా ? : సత్యనారాయణ, చిక్కవరం

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంచులు ఇవ్వాలంటే పలుకుబడి ఉండాలి. కమీషన్ వ్యాపారులకు వందల లెక్కన సంచులు ఇస్తూ రైతులకు మాత్రం ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు. ఈ బాధపడలేక కమీషన్ వ్యాపారులకు అమ్ముకుంటే వారు కోతలు పెట్టి డబ్బులు ఇస్తున్నారు.

కలెక్టర్ దృష్టి పెట్టాలి

రైతు సంఘం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు

చిక్కవరం గ్రామంలో 1000 ఎకరాల్లో వరి సాగైంది. ఈ సంవత్సరం పండించిన దాన్యం కల్లాల్లోనే ఉంది. అంతే కాదు, కాటా వేసిన దాన్యం కూడా లారీలకు లోడు చేయటానికి 20 నుండి 25 రోజుల వరకూ పడుతోంది. ఆ ధాన్యాన్ని కాపలా కాయడానికి రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కాటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి. పంటను పట్టాలపై ఆర బెట్టారు. అయితే పట్టాల అద్దెలు పెరగడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు సరిగా గోనె సంచులు ఇవ్వడం లేదు. కొందరికి చిరిగిన సంచులు ఇవ్వడంతో ధాన్యం నిలవటం లేదు. రైతుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ దష్టి పెట్టి న్యాయం జరిగేలా చూడాలి.



రాష్ట్ర గతిని మార్చేందుకే లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రగతిని మార్చేందుకే తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్‌బాబు జనవరి 27 నుంచి యువగళం పేరుతో పాదయాత్ర చేయబోతున్నారనీ, దానిని జయప్రదం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారంనాడు లోకేష్ పాదయాత్ర గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు.

కలెక్టరేట్ (కృష్ణా) : దిశ దశా లేకుండా ఎలాంటి



మచిలీపట్నంలో

అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న రాష్ట్ర గతిని మార్చేందుకే తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ బాబు జనవరి 27 నుంచి పాదయాత్ర చేయనున్నారని మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం కోరుతూ శుక్రవారం కష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో సంఘీభావ యాత్ర నిర్వహించారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ స్థానిక బస్టాండ్ సెంటర్లో గల టిడిపి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు సంఘీభావ యాత్ర నిర్వహించారు. తొలుత కందుకూరు మృతులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర ప్రముఖ బీసీ నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య)మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బావ ప్రసాద్ బత్తిన దాసు ఇలియాస్ భాష, కుంచె నాని ,మరకాని కీర్తి ,దేవరపల్లి అనిత, రాళ్ల బట్టి రాము, సుధాకర్ ,గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, లంకే శేషగిరి, మరకాని పరబ్రహ్మం, కరెడ్ల సుశీల ,లంకెశెట్టి నీరజ, పాలపర్తి పద్మజా, నాగరాజు ,కాసాని భాగ్య రావు ,మోత్కూరు శేషుబాబు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు యువత మహిళలు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** పార్టీకి పూర్వ వైభవం కోసమే లోకేష్ పాదయాత్ర చేస్తున్నాడని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు చెప్పారు. గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గన్నవరం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్ గన్నవరం టౌన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమాదేవి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మోదుగు మూడీ సత్యనారాయణ మండల మహిళా అధ్యక్షురాలు చిక్కవరపు నాగమణి, మండల తెలుగు యువత అధ్యక్షుడు చీమలదండు రామకష్ణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబుల్యాజ్ మండల రైతు అధ్యక్షుడు ఆరుమళ్ల కృష్ణారెడ్డి, టిఎన్‌టియుసిస్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బుస్సే నాగ వర ప్రసాద్, సీనియర్ నాయకుడు చిరుమామిళ్ళ



పెదపారుపూడిలో

సూర్యం పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర పోస్టర్స్ పెడన నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ ఆవిష్కరించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నందమూరి తారకరామారావు ఫొటోకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా మలపరాజు గూడెం, రావి గుంట గ్రామాల్లో పర్యటించారు. రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బోల్లా వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు కునపురెడ్డి వీరబాబు, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు ఇల్లురి లీలాకృష్ణ,నజీర్, ఎస్‌సి విభాగం నాయకులు పాలడుగు వెంకటేశ్వరరావు, సింగంసెట్టి శ్రీను, తంబి, ఆకునూరి రత్నం, బొల్లా శ్రీను, సుధాకర్, జకరయ్య, మట్టా ఏసు, చంటి, రాకేష్,ఎండీ నూర్, మట్టా బ్రహ్మం, నానాజీ, జె.కొండ, వి.కొండ తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** శుక్రవారం కోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశంలో కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం గొల్లపాలెం రోడ్డు నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడిసేవ సూర్యనారాయణ, తోట రాంబాబు, తోట సాంబయ్య, బడే వీరబాబు, బడే గాంధీ, బొడ్డు వెంకన్న, ఉప్పాల పోతురాజు, పూతబోయిన శ్రీనివాసరావు, రాసంశెట్టి నాగరాజు, అప్పికట్ల రవీంద్ర, కొక్కిలి గడ్డ సముద్రాలు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, దావు చిన్నబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **చల్లపల్లి :** నారా లోకేష్ యువగళం దయాత్రను విజయవంతం చేయాలని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, జిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి యువగళం బ్యానరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా నేతలు జల్లూరి ప్రసాద్, చంద్ర వెంకటేశ్వరరావు, పరిశె మౌళి, ఎంపీటీసీలు పైడిపాములు స్వప్న, షేక్ నబీఘోరి, పార్టీనేతలు నిడమానూరి దిలీప్ కుమార్, బోలెం నాగమణి, మోర్ల ప్రసాద్, గొరిపర్తి సుబ్బారావు, మట్టా అశోక్, అంబటి భువనేశ్వరరావు, కుంభా కృష్ణ, షేక్ సిలార్, బి.కనకదుర్గ, మల్లంపల్లి శివరామకృష్ణ, కోట సత్యనారాయణ, కళ్లత్తూరి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, బండే రాఘవ, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్, పులిగడ్డ నాంచారయ్య, బర్మా శ్రీనివాసరావు, యలవర్తి చిన్న, మెగావత్ గోపి, రేపల్లె ప్రతాప్, మాంచాల బాబు, షేక్ లతీఫ్, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ యువగళం లోగోను పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో నాయకులు ఆవిష్కరించారు. మండలంలోని దోసపాడు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గ్రామ పార్టీ అధ్యక్షుడు సజ్జ శివకుమార్ అధ్యక్షతన శుక్రవారం లోగాను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, లీగల్ సెల్ అడ్వయిజరు గొరిపర్తి రవికుమార్, నాయకులు దానబోయిన వెంకటనారాయణ, కలపాల కిషోర్, గుండపనేని స్వామి, చెరుకూరి విజయ్ కుమార్, గారపాటి బాబురావు, గోగం రామారావు, మాచినేనిరమణ, దూళ జమీ బాబు, అభిమన్యుడు, మురళి, దగాని లెనిన్, తదితరులు పాల్గొన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ ర్యాలీలో మతి చెందిన ఎనిమిది మంది కార్యకర్తలకు, మోడీ తల్లి మరణానికి సంతాపం వెలిబుచ్చారు.

కెడిసిసి బ్యాంక్ డైరీ ఆవిష్కరణ

బంటుమిల్లి : మండల కేంద్రమైన కత్తివెన్ను గ్రామంలో పార్వతి సమేత నాగేశ్వర స్వామి వారి మందిరంలోనూ, బంటుమిల్లిలోని మార్కెట్ యార్డ్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు. మంత్రి జోగి రమేష్, పెడన నియోజకవర వైసిపి పరిశీలకులు తన్నీరు నాగేశ్వరావు కేడిసిసీబ్యాంక్ 2023 డైరీని ఆవిష్కరించారు. కృత్తివెన్ను మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధరరావు, వైస్ చైర్మన్ పాలడుగు బాబూరావు, ఎంపీపీ కోనసాని గరుడ ప్రసాద్ (తాతాజీ), జెడ్పీటీసీ మైలా రత్నకుమారి, బంటుమిల్లి ఎంపీపీ వెలివిల చిన్నబాబు, మలిశెట్టి వెంకటరమణ, మండల కన్వీనర్ రాజబాబు, వైస్ ఎంపీపీ ఒడిమె చిన్నారి బాబు, బంటిమిల్లి ప్రెసిడెంట్ సుజ్ఞానం కృష్ణవేణి, ఎంపీటీసీ పిటేటీ వీరబాబు, అర్తమూరు ప్రెసిడెంట్ బొర్ర రమేష్, బంటుమిల్లి ఎంపిటిసి కమల భాష, కో ఆప్షన్ సభ్యులు సలీం, మద్దెల నరేష్, యనుముల కొండ, పోలగాని వెంకటేశ్వరావు, లక్క ప్రగడ మారుతి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న జోగి రమేష్

చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెనమలూరు

పోరంకి చేపల కుండీల వద్ద నివాసాల మధ్య ఉన్న చెత్త డంపింగ్ యార్డును తక్షణమే వేరే ప్రాంతానికి తరలించాలని సీపీఎం నాయకులు తాడిగడప మున్సిపల్ అధికారులను డిమాండ్‌చేశారు. ఈ మేరకు శుక్రవారం చేపలకుండీల వద్ద ఉన్న డంపింగ్ యార్డు వద్ద నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకులు యు.త్రిమూర్తులు, ఎస్‌కె ఖాసీం మాట్లాడుతూ తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు, తాడిగడప, యనమలకుదురు, పోరంకిలో నిత్యం నివాసాల వద్ద నుండి సేకరించే చెత్తను చేపల కుండీల వద్ద డంప్ చేస్తున్నారన్నారు. దీనివల్ల చుట్టు పక్కల నివశించే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వివరించారు. వెంటనే డంపింగ్ యార్డును జన నివాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయంలోని మేనేజర్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటియు నాయకులు అన్నవరపు శ్రీనివాసరావు, పుసులూరి సత్యనారాయణ, మరీదు భాస్కరరావు, వి. రఘు, సిహెచ్ గౌరీ శంకర్, అమ్మిశెట్టి పద్మ, దుర్గారావు, టి. వరలక్ష్మి, టి. గౌరీ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ఐసిడిఎస్ పిడి సువర్ణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాలోని 10 ఐ సి డి ఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న 17 అంగన్వాడీ వర్కర్, 5 మినీ అంగన్వాడీ వర్కర్, 56 అంగన్వాడీ హెల్పర్ పోస్టులు భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మహిళా, శిశు అభివద్ధి, సంక్షేమ అధికారిఎస్.సువర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పై పోస్టులకు వయస్సు అర్హతలు, ఇతర అర్హతల కోసం ఐసిడిఎస్ ప్రాజెక్టుల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జనవరి 15లోపు పూర్తిచేసిన దరఖాస్తులు అందజేయాలని కోరారు.

నేడు అవనిగడ్డకు సిఐటియు జాతా రాక

ప్రజాశక్తి-అవనిగడ్డ

జనవరి 2 నుంచి నాలుగో తేదీ వరకూ భీమవరంలో జరగునున్న సిఐటియు రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని చేపట్టిన శంఖారావం జాతా బృందం శనివారం అవనిగడ్డకు రానుంది. మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కార్మిక శంఖారావం పేరుతో


మాట్లాడుతున్న పోలినాయుడు

జాత అవనిగడ్డకు వస్తున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు ఎం.పోలినాయుడు తెలిపారు. శుక్రవారం అవనిగడ్డకు విచ్చేసిన ఆయన వివిధ కార్మిక సంఘాల నాయకులతో కలిసి జాతాను విజయవంతం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ఉద్యోగులకు కరపత్రాలు అందజేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరిముల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎ.నాగేశ్వరరావు, మోపిదేవి మండల సిఐటియు కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్, అవనిగడ్డ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు లంకమ్మ, అవనిగడ్డ మండల సిఐటియు కార్యదర్శి ఎన్ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాజస్థాన్ నుంచి వలస వచ్చి ఉయ్యూరు పట్టణంలోని కాటూరురోడ్డులో ఓ జిలేబి షాపులో రోజువారి కూలీగా గణపతి పని చేస్తున్నాడు. తన పుట్టినరోజు సందర్భంగా అనాథ పిల్లలకు తన వంతు సహాయం అందించాలని ఆలోచన రావడంతో ఉయ్యూరులోని సెయింట్ లోకస్ అనాథాశ్రమం పిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ఆ పిల్లల సమక్షంలో తన పుట్టినరోజు జరుపుకున్నారు. సెయింట్ లోకస్ ఆశ్రమ నిర్వాహకులు బ్రదర్ జోషి ఆధ్వర్యంలో గణపతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎంఎస్‌పి నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉయ్యూరు

మహాజన సోషలిస్టు పార్టీ కృష్ణాజిల్లా తొలి సమావేశం ఉయ్యూరులోని సౌభాగ్యనగర్‌లో శుక్రవారం జరిగింది. ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కర్త మంద వెంకటేశ్వరరావు, ఎంఇఎఫ్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు బొకినాల కృష్ణ , ఎన్టీఆర్ జిల్లా ఎం ఎస్ పి కన్వీనర్ శ్రీ కోట దానియేలు హాజరయ్యారు. కృష్ణాజిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ కన్వీనర్‌గా కొల్లూరి బసవ, కో కన్వీనర్లుగా అయినంపూడి ఆశీర్వాదం, సిద్దెల జయరాజు ఎన్నికయ్యారు.

హైజీన్ ఉత్పత్తుల కిట్లు పంపిణీ

ప్రజాశక్తి నాగాయలంక

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగాయలంక సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నాగాయలంక పంచాయతీ పారిశుధ్య కార్మికులకు శుక్రవారం హైజీన్ ఉత్పత్తుల కిట్ల పంపిణీ జరిగింది. రెడ్ క్రాస్ చైర్మన్ భోగాది శివ విష్ణువర్ధన్ పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ సభ్యుడు సింహాద్రి కృష్ణప్రసాద్, గ్రామ కార్యదర్శి జరుగు పవన్ కుమార్, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు చిట్టా సాంబశివరావు తదితరుల చేతులమీదుగా వాటిని కార్మికులకు అందచేశారు. రెడ్ క్రాస్ కోశాధికారి లేబాక


పంపిణీచేస్తున్న నిర్వాహకులు

నాగేశ్వరావు నేతృత్వంలో అందించిన ఈ కిట్లలో సబ్బులు, టూత్ పేస్ట్‌లు, హైజీన్ శానిటరీ నాప్ కిన్స్ తదితర ఉత్పత్తులు ఉన్నాయి. డీసీ మాజీ అధ్యక్షుడు బీసాబత్తుని ప్రసాద్, జల్లూరి మురళీధర్, చిట్టా శేఖర్ యర్రంశెట్టి నాగపవన్, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు పాల సేకరణ ధర పెంపు

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పాడి రైతులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి కానుకగా గేదెపాల సేకరణ ధర కేజి ఫ్యాట్ కు రూ 730ల నుండి రూ 780లకు పెంచుతూ తమ పాలకవర్గం తీర్మానించినట్లు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు చెప్పారు. శుక్రవారం పాలఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పాలకవర్గ సమావేశం వివరాలను ఆయన తెలియచేస్తూ పాల సేకరణ ధరను లీటరుకు 10 శాతం వెన్న గల పాలకు రూ 5లు రేటును పెంచి కేజి ఫ్యాట్ రూ.780 గా (రూ 730 నుండి రూ780 కు), ఇదే విధంగా ఆవు పాలకు టోటల్ సోలిడ్స్‌కు రూ 10లు (రూ.260 నుండి రూ 270) కు పెంచుటకు పాలకవర్గం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో (2021-22) మూడు విడతల క్రింద రూ. 50 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను రెండు విడతలగా రూ.35 కోట్ల బోనస్‌ను రైతులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ ఆర్థిక సంవత్సరంలో పాడి రైతు, పశు సంక్షేమం క్రింద ఈ ఎనిమిది నెలలకు గాను రూ. 10 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. భవిష్యత్తులో పాల సేకరణ వద్ధికై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు రుణ సదుపాయము కల్పించుటకు గాను ఒప్పందం కుదుర్చుకోవటం జరిగిందని, ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ డిజిఎం బిజినెస్ అండ్ ఆపరేషన్స్ కె.రంగ రాజన్, వారి సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 1150 కోట్లు టర్నోవర్ లక్ష్యంగా సమితి కషి చేస్తుందని తెలిపారు.



మాట్లాడుతున్న చైర్మన్ ఆంజనేయులు

కృష్ణా జిల్లా వీరవల్లిలో సమితి 4 లక్షల లీటర్ల కెపాసిటీతో ఆరు లక్షల లీటర్ల విస్తరణ సామర్థ్యంతో నిర్మిస్తున్న నూతన డెయిరీని అక్టోబర్ 2023 నాటికి ప్రారంభించుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యులు ఎర్నేని సీతాదేవి, దాసరి బాలవర్ధనరావు, ఉయ్యూరు అంజిరెడ్డి, అర్జా వెంకట నగేష్, చలసాని చక్రపాణి, వి.బి.కె.వి సుబ్బారావు, వేమూరి సాయి వెంకటరమణ, తిరుమల స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకు ఉపయోగపడే విధంగా స్టడీ మెటీరియల్ రూపొందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే మెంటల్ ఎబిలిటీ టెస్ట్ స్టడీ మెటీరియల్ పుస్తకాన్ని కలెక్టర్ ఢిల్లీరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎల్‌సి లక్ష్మణరావు పది వేల పుస్తకాలను ఉచితంగా విద్యార్థులకు అందించేందుకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 8వ తరగతి విద్యార్థులకు మాత్రమే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకు అర్హత ఉంటుందన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్ష ఉత్తీర్ణులైతే సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున 4 సంవత్సరాల పాటు విద్యార్థులకు స్కాలర్ షిప్ మొత్తం అందుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పి.మురళీకృష్ణ, జ్యోత్స్న, వాణి, మనోహర్, కె. శ్రీనివాసరావు, రత్నకమల్ పాల్గొన్నారు.

రూ.18.30 లక్షల నుంచి ఇన్నోవా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: టయోటా కిర్లోస్కర్ మోటార్ సంస్థ ఇన్నోవా ధరలను ప్రకటించినట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ అటల్ సూద్ ఒక ప్రకటనలో తెలిపారు. టయోట విడుదల చేసిన నూతన వాహనం రూ.18.30 లక్షల నుండి రూ.28.97 లక్షల వరకు ఎక్స్ షోరూమ్‌లో లభిస్తుందన్నారు. టయోటా ఈసరికొత్త కారుకు సంబంధించి బుకింగ్‌సన కూడా ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని గ్రేడ్‌లకూ ఒకే ధరలు వర్తిస్తాయని, ప్లాటినమ్ పెరల్ వైట కలర్‌కు అదనపు ప్రీమియం వర్తిస్తుందన్నారు.

వెంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీలను 133 రోజుల తరువాత శుక్రవారం నందిగామ దేవదాయ శాఖ తనిఖీదారు కె.అనురాధ, ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధాసుబ్రమన్యేశ్వరరావు, ధర్మకర్తలు తుమ్మడపు పార్వతి సమక్షంలో లెక్కించారు. స్వామి వారి దేవస్థానం హుండీల ద్వారా రూ.30,78,949, శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ద్వారా రూ.43,231, అన్నదానం హుండీ ద్వారా రూ.35,131 మొత్తం రూ.31,57,311 నగదు, 61 గ్రాములు బంగారం, 380 గ్రాముల వెండి వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామవరప్రసాదరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధాసుబ్రమన్యేశ్వరరావు తెలిపారు.

పైపులైన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణానికి మంచినీరు అందించే కష్ణా జలాలు సంబందించిన పైప్ లైన్ కేసీపీ ఫ్యాక్టరీ దగ్గర పగిలి మంచినీరు లీకుఅవుతుండగా శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అదేశాలతో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సూచనలతో వారం క్రితం పోలీస్ వారి సహకారంతో ట్రాఫిక్ ను మల్లించి పనులు పూర్తి అయిన తరువాత అక్కడకు మున్సిపల్ సిబ్బందితో వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు శుక్రవారం పనులు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భముగా ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో కష్ణా జలాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివ కోటేశ్వరావు, ఏ ఇ హనుమంతురావు, కోయ కన్ స్ట్ర క్షన్ కంపెనీ ప్రతినిదులు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపు సరికాదు : సిపిఎం



ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: సామాజిక తనిఖీల పేరుతో పేద ప్రజల పెన్షన్లు తొలగించడం చాలా అన్యాయం అని సిపియం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ పేర్కొన్నారు. మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కమిటీ సభ్యులు దారా నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేశాం అంటూ పెన్షన్లు తొలగించడం ఎంత వరకు సబబు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక చేత్తో పెన్షన్ ఇచ్చినట్టే ఇచ్చి మరో చేత్తో లాగేసుకుంటుందని, పెన్షన్లు తొలగింపుకు రకరకాల సాకులు చూపుతూ నోటీసులు జారీ చేయడం దారుణమని, 12 కేటగిరీలలో పెన్షన్లు పొందుతున్న వారు వచ్చే ఏడాది నుండి అదనంగా 250 రూపాయలు 8 కేటగిరీలలోని వారికి పెంచే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, ఈలోగా లబ్ధిదారులను కుదించే పని పూనుకోవటం దారుణమన్నారు. మండలంలోని 92 మంది పెన్షన్ తొలగిస్తున్నారని, అన్ని గ్రామాల్లో పెన్షన్లు తొలగింపుకు రంగం సిద్ధం చేశారని, తొలగించిన పెన్షన్లను వెంటనే ఇవ్వాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వల్లభదాసు గురవయ్య, మండల కమిటీ సభ్యులు పిడిమర్తి బాబు, సభ్యులు కొండలు, కర్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.



చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కోరుతూ పాదయాత్ర

ప్రజాశక్తి-వన్‌టౌన్: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ డిమాండ్ చేశారు. శుక్రవారం 43వ డివిజన్ ఊర్మిళానగర్‌లో గల గాంధీ దేశం ట్రస్ట్ కార్యాలయం వద్ద నుంచి కళ్లకు గంతలు కట్టుకొని గాంధీ నాగరాజన్ భవానీపురం, తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలనే డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చే వరకు తాను శాంతియుతంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తానని స్పష్టం చేశారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య ఫలాలు దక్కాలని, అందరూ సంతోషంగా ఉండేందుకు అవసరమైన చర్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఆర్.శివరంజని, ట్రస్టు రాష్ట్ర అధ్యక్షురాలు బాపతి భారతి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సేవలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ధరణికోట వారి భవన్‌లో శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 18 సంవత్సరాలుగా రిటైర్డ్ ఉద్యోగులకు చేయుచున్న సేవలను ఇప్పుడు సామాన్యులకు కూడా అందుబాటులో ఉంచారు. ఈ వివరాల గోడ పత్రికను పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అడపా నాగమురళి మరియు స్టేషన్ ఆఫీసర్ బివి రామారావు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతీ నెల 2వ తారీకున ప్రముఖ విజయవాడ మాక్సి విజన్ హాస్పిటల్ వారిచే కంటి వైద్య శిబిరం, ఆపరేషన్ అవసరమైన వారికి కార్డులపై ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరుగుతుందని, బస్టాండ్ లైబ్రరీ పక్కన గల రిటైర్డ్ ఉద్యోగ సంఘం భవనంలో ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు వైద్య పరీక్షలు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరణికోట వెంకటరమణ, ఎస్‌ఎ ఘనీ, ముత్యాలరావు, మరియదాసు, జీవరత్నం, భూషణం, దశరద, జానయ్య పాల్గొన్నారు.

చైన్‌స్నాచింగ్ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెం మండలంలో నమోదైన చైన్ స్నాచింగ్ కేసులోని నిందితులను అరెస్టు చేసి వారినుండి సొత్తును స్వాధీన పర్చుకున్నట్లు ఎసిపి ఎం.రమేష్ తెలిపారు. గంపలగూడెం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో వివరాలు తెలిపారు. గంపలగూడెం గ్రామానికి చెందిన గౌర్రాజు వెంకటేశ్వరరావు అదే గ్రామంలోని వైశ్యబజారులో అక్టోబర్ 27వ తేదీన దారా లక్ష్మణరావు భార్య లక్ష్మి మెడలోని సుమారు 55 గ్రాముల బంగారు గొలుసు, 28వ తేదీన కేతేపల్లి హరిప్ర సాద్ భార్య జయకుమారి మెడలోని 60 గ్రాముల బంగారు గొలుసును దొంగిలించాడని చెప్పారు. ఈ రెండు కేసుల్లో 115 గ్రాముల బంగారు గొలుసుల విలువ రూ.5,75,000 ఉంటుందన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంపలగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా గంపలగూడెం గాంధీ సెంటర్‌లో ఉన్న నిందితుడ్ని అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నామని ఎసిపి వెల్లడించారు. కేసును త్వరితగతిన ఛేదించిన ఎస్ఐ వి.సతీష్‌ను, సిబ్బందిని ఎసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ భీమరాజు పాల్గొన్నారు.



5 నుంచి విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-తిరువూరు: స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 5, 6, 7 తేదీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో డిగ్రీ విద్యార్థులకు (పురుషులకు) కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం కళాశాలలో పోటీలకు సంబంధించిన గోడపత్రికను ఆయన కళాశాల పాలవర్గ సభ్యుల, అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని చెప్పారు. జనవరి 7వ తేదీన క్రీడలతో పాటు కళాశాలలో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, ఫిజికల్ డైరెక్టర్ బి.సురేష్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-నందిగామ: రైతుపేట యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నందిగామ, చందర్లపాడు మండలాల యుటిఎఫ్ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆలవాల సుందరయ్య, జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ పిఎస్ హరినాధరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్లెం లీలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నూతన సంవత్సర కేలండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం నందిగామ మండల శాఖ గౌరవాధ్యక్షులుగా ములుగు శ్రీనివాసరావు అధ్యక్షులుగా గోనెగుంట ఎల్లమందయ్య, సహాధ్యక్షులుగా గురువిందపల్లి విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా చిన్న నరసింహారావు, కోశాధికారిగా గడ్డం లక్ష్మీనారాయణ తదితరులను ఎన్నుకున్నారు. చందర్లపాడు మండల శాఖకు గౌరవ అధ్యక్షులుగా భూక్య సీతారాం, అధ్యక్షులుగా బాణావతి శ్రీనివాస నాయక్, సహాధ్యక్షులుగా బుర్రమరి అన్న, ప్రధాన కార్యదర్శిగా బిట్టు సత్యనారాయణ, కోశాధికారిగా దేవర శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు.